**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.11 .10.2017.**

# అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలతో ముచ్చటించిన నగర పోలీస్ కమీషనర్

బాలికలను భారంగా భావించకుండా, లింగభేదాలతో బాలికలపై వివక్షత చూకుండా బాలికలకు కొద్దిపాటి ప్రోత్సాహం, బరోసా అందిస్తే ఆధునిక సమాజంలో అన్ని రంగాల్లో బాలురకు ధీటుగా రాణించే సత్తా బాలికలకు మెరుగ్గా ఉంది. రోజురోజుకు బాలికల సంఖ్య తగ్గిపోతున్న నేపథ్యంలో బాలికలపై ఉన్న చిన్నచూపు, దృక్పథం మారకపోతే భవిష్యత్తులో చాలా పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని మేధావుల విశ్లేషణలు, గణంకాలు చెబుతున్నాయి.

వృద్ధులు, మహిళలు అలాగే బాలల రక్షణ, భద్రత మరియు హక్కుల పరిరక్షణకు కోసం ఒక దృఢసంకల్పంతో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో అన్ని పోలీస్‌స్టేషన్‌లలో "వృద్ధమిత్ర" "మహిళా మిత్ర" మరియు "బాలమిత్రను" ఏర్పాటు చేసి, పోలీస్ శాఖ తరపున పలు కార్యక్రమాలు నిర్వహించి వాటిని అమలు చేయడం జరిగింది.

ఈ క్రమంలో బాలమిత్రలో భాగంగా నిర్వహించిన "ఆపరేషన్ ముస్కాన్"లో కార్యక్రమంలో అనాధ వీధి బాలలు మరియు కార్మికులను గుర్తించడం తద్వారా తల్లి దండ్రుల పర్యవేక్షణ లేక నిర్లక్ష్యానికి గురైన లేదా నగరంలో మరియు ఇతర ప్రాంతాల నుండి ఇక్కడికి చేరుకున్న బాలలను వారి తల్లిదండ్రులకు మరియు తల్లి దండ్రులు లేని బాలలను ప్రభుత్వ ఆర్గనైజేషన్ మరియు ఛైల్డ్‌వెల్‌ఫేర్ సంరక్షణాలయాలకు పంపడం జరిగింది. తల్లి దండ్రులు, కుటుంబ సభ్యులు ఉండి కూడా ఇళ్ళ నుండి బయటకు వచ్చిన వారిని పూర్తి వివరాలు సేకరించడం ద్వారా వారి తల్లి దండ్రులు లేదా బాధ్యత గల కుటుంబ సభ్యుల చెంతకు చేర్చడంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించి పిల్లలను రోడ్లపై వదలకూడదని వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్‌లు నిర్వహించడం జరిగింది.

అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని ది. 11.10.17న విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు 1) నవోదయా పబ్లిక్ స్కూల్, 2) ఐడియల్ పబ్లిక్ స్కూల్, 3) వాసవ్య మహిళా మండలి, 4) మాంటిస్సోరీ స్కూల్, 5) రవీంద్రభారతీ పబ్లిక్ స్కూల్, 6) కృష్ణలంక నెహ్రూనగర్ వి.యమ్.సి స్కూల్‌లకు చెందిన బాలికలతో ఆప్యాయంగా కొంత సమయం ముచ్చటించి వారికి బాలిక దినోత్సవం సందర్భంగా చిన్నారులకు అభినందనలు తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా సమాజంలో బాలురకు ధీటుగా ఉత్తమ ప్రమాణాలు, ఉన్నత విలువలతో చదువుకుని వృద్ధిలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపియస్ గారు, వాసవ్య మహిళా మండలి సభ్యులు శ్రీమతి కీర్తి గారు, నున్న ఇన్‌స్పెక్టర్ శ్రీమతి సహేరా, మహిళలు, మహిళా సిబ్బంది మరియు బాలికలు తదితరులు పాల్గొన్నారు.

-- xx --